# సిపాయి పరిణామం

పోగుల కోటీశ్వరరావు

అయిదు పంచాంగాలు పాతబడి పోయింతర్వాత ప్రకాశరావు తిరిగి స్వగ్రామం చేరుకోబోతున్నాడనే వార్త ఆ గ్రామంలో కొంత వరకూ కలకలం ప్రారంభింపజేసినమాట వాస్తవం. అమాయకత్వాన్ని స్ఫురింపజేస్తూ వికసితమైన మోముతో తమ్ముడూ, కాటికి కాళ్లుజాపుకుని కూర్చున్నప్పటికీ లేని ఓపిక తెచ్చిపెట్టుకున్న తల్లీ రైలుస్టేషను వద్దకు ఒంటెద్దుబండి కట్టించుకుని వచ్చి ప్రకాశరావును ఆహ్వానించారు. గ్రామంలోని ఒకరిద్దరు పెద్దలుగూడా సమయానికి రైలుస్టేషనులో వుండడం తటస్థించింది.

“సిపాయి ప్రకాశరావు! కుస్తి నాన్నముటోయ్?” అంటూ పరిహాసం చేసుకుని పదినిముషాలు గడిచేలోగా ఎవరిదోవ వెంటవారు తిన్నగా వెళ్లిపోయారు.

ప్రకాశరావు. అయిదు సంవత్సరాలుగా దేశాన్ని ఉద్ధరించడం కోసం కంకణం కట్టుకుని పనిచేసి వస్తున్నాడు గానూ, ప్రజలుతనను ఎంతగానో కొనియాడతారనీ, తానుపొందుతున్న మహాభాగ్యాన్ని, తనకుటుంబంలో, అమాటకొస్తే, తన వంశంలోనే ఇదివరకెన్నడూ కలలోకూడా తలపోసివుండ బోరని పొంగిపోయి, మధురమైన కోరికతో ముందుజీవితం మహోజ్వలంగా విలసిల్లుతుందని, గాఢమైన అభిప్రాయం ఏర్పరుచుకున్నాడు. తానయుద్ధంలో పని ముగించుకుని విడుదలపొంది ఇంటికి వచ్చినపుడు పూలమాలల బరువుతో తనమెడవొంగి పోతుందనీ, గంభీరమైన ఉపన్యాసాలతో తనకుసత్కారం జరుగుతుందనీ, ఇంకా ఏమో ఊహించుకుంటూ రైలులో కునికిపాట్లుపడి స్వగ్రామం చేరుకున్నాడు.

తాను మిలటరీలో ఉద్యోగం వెలగబెడుతున్న రోజుల్లో అప్పుడప్పుడు పెద్దపెద్ద బహిరంగ సమావేశాలు జరిపి, తనదళానికి చెందిన కెప్టెను గంభీరంగా తమవృత్తినిగురించి మాట్లాడి భవిష్యత్తులో తానుఅనుభవించనున్న ఉన్నత స్థానాన్ని స్మరణలో నుంచుకుని కదనరంగంలో మెలగండి అనిచెప్పినప్పుడల్లా నిజమేననుకున్నాడు ప్రకాశరావు. నాలుగువైపుల నుండీ తుపాకీమోతలు దోవలు నడ్డగించినా నిలబడి, ప్రతిఘటించి, పురోగమించి, కనబోయే స్వర్గాన్ని కళ్లారా చూసేందుకు ఎప్పటికప్పుడు ఆత్రుత చెందుతూ వుండేవాడు. ఆవిధంగా అయిదు సంవత్సరాలు యుద్ధపథంలో విహారం సలిపాడు. విజయలక్ష్మిని చేపట్టినవాడై ప్రకాశరావు ఇప్పుడు స్వగ్రామం వచ్చేశాడు.

గ్రామంలో ప్రజలు ప్రకాశరావు పట్లప్రదర్శించిన గౌరవాభిమానాలు ఎలాంటివో ఈకంఠంలో గమనించడం అవసరం. అతనుకాళ్లకు ధరించిన బరువైన బూట్లు ఎండలో నిగనిగలాడుతూ - కనివిని ఎరుగనిచప్పుడు చేస్తూవుంటే బజారులో కేరింతలు కొడుతూన్న పిల్లలందరూ వింతగా అతనివైపు దృష్టిమరలించారు. క్రొత్తరకం వేషంలో వున్నమనిషిని చూచి వీధివీధినా కుక్కలు భౌ భౌ మనే నిస్వనాలతో గ్రామానికంతటికీ చైతన్యాన్ని కలిగించినవి. డజన్లకొలది గుండీలు అమర్చబడివున్న అతని చొక్కా - పంట్లాంగూ గుడ్డలు కట్టుకోవటం ఎరుగని కమతగాళ్ళను, గొడ్లను గాచే వాళ్ళనూ, బాగా ఆకర్షించింది. ఇంతహంగామాతో బండెడుసామాను వేసుకుని ఇంటికి వచ్చేశాడు ప్రకాశరావు.

దూరపు చుట్టరికం ఉన్నవారలు కొందరూ దగ్గర బంధువులైన వారలు యిద్దరు ముగ్గురూ, బాగా పరిచయంగల స్నేహితులు శ్రేయోభిలాషి తరహాగా ప్రవర్తించే మిత్రులు మరికొంతమంది ప్రకాశరావు ఇంటికివచ్చి పరామర్శించి, విశేషాలు వీలున్నంతవరకూ తెలుసుకుని తమ మర్యాద తాముచెల్లించుకున్నారు. ప్రకాశరావు ప్రత్యుత్తరంగా ఎంతో మాట్లాడాల్సిన వాడు, ఎక్కడెక్కడ సంగతులలో యేకరువు పెట్టవలసినవాడు, తనకేదోతీరని లోపం జరిగినట్టుగా మౌనం వహించి, ముక్తసరిగా, ఒక్కొక్కసారి విరగ్గొట్టినట్టుగా సమాధానం చెప్పి వచ్చిన వారిని సాగనంపాడు.

సాయంకాలం అయ్యేసరికి మరొక్కమారు బూటు పాలిష్ చేసి, శుభ్రంగా డ్రెస్సు వేసుకుని టిప్‌టాప్‌గా షికారుకు బయల్దేరేవాడు – ఒక చేత్తో [illegible], రెండోచేత్తో [illegible] పట్టుకుని తమ్ముడూ. రోడ్డువెంట నడిచి వెళుతూంటే అమ్మలక్కలందరూ ముసిముసిగా [illegible] తెలుసుకుని మంచిగానో చెడుగానో అతణ్ణిగురించి తమలో తాము ఏదోగూడుపుఠాణి జరుపుతుంటూ వుండేవారు. "బ్లడీ" అని ఒక్కమాటతో దిగదుడిచి పారేశాడు ప్రకాశరావు. అంతేగాక వాళ్ళను గురించి ఒకలక్ష్యం పెట్టుకుని ఆలోచించడము నేది అనవసరమనీ, తన ఆత్మగౌరవానికి భంగకరమని అతనివిశ్వాసం.

ఇదేరకంగా క్యాలెండరులో ఒకటి రెండు పేజీలు చిరిగిపోయినవి. మిలటరీ ఉద్యోగం విరమించుకుని వచ్చేప్పుడు వెంట తెచ్చుకున్న నాలుగురాళ్ళూ హరించుకు పోవడానికి ఎంతో కాలం పట్టలేదు. ఇక నేడో రేపో ఊడిపడబోతున్న స్వర్గం కోసం కాచుకూచున్నాడు. కాని ఎన్నాళ్ళయినా తన పాతఅధికారుల దగ్గరనుండి సంతృప్తికరమైన సమాధానం రాకపోయినందుకు అతను మనస్సులో పరిపరి విధాల పశ్చాత్తాప పడుతూన్నప్పటికీ ఆవిషయాన్ని మాత్రం బయటకు పొక్కనీయకుండా కడుపులోనే ఇముడ్చుకున్నాడు. ఒక్కొక్క రోజు పైనబడుతూన్నకొద్దీ 'బండారం' ఏమిటో బయట పడుతుందని అతను అనుకుంటూ వుండేవాడు. చివరకు ఒకనాడు పోస్టుజవాను ఇంత పొడుగు కవరు ఒకటి తీసుకుని అతని ఇంటికి వచ్చేసరికి పొంగిపోయి ముందు పావలాడబ్బులు దర్పించుకుని ఆతర్వాత కవరుచించి చదవడం ప్రారంభించాడు. తనభావి జీవితాన్ని రాణింపజేయడం కోసం తనఅధికారులు తనపైకటాక్షవీక్షణాలు ప్రసరింపజేసి తేల్చిచెప్పిన సారాంశం ఏమిటయ్యా అంటే, ఆగ్రామం లోగాని సమీపంలోగాని, ఎక్కడైనా వున్న బంజరు భూములను, ఉపయోగంలేని డొంకలను, తనకు కావాలనుకుంటే ఉచితంగా కౌలుకుపొంది సాగుబడి చేసుకోవచ్చును, అని.

ప్రకాశరావు ఎంతఆశగా ఎదురుచూశాడో అంతకంటె ఎక్కువగా నిరాశ కలిగించే ఫలితాన్ని పొందాడని చెప్పడం కొంతవరకూ అతిశయోక్తి అయినప్పటికీ, అతని మదిలో కలిగిన సుస్థిర భావాలు అడుగంటిపోయినవని అంగీకరించక తప్పదు. పోలీసు సర్కిలు యినస్పెక్టరుగా సరాసరి నియమింపబడి ఆతర్వాత ఒకటిరెండు సంవత్సరాల్లోనే నేరుగా సూపరింటెండెంటు పదవిని అలకరించగలనే ధీమాతో బయల్దేరినవాడు, ఇవాళ ఎద్దు తోక విసురుతూంటే వెనకాలనిలబడి ముల్లుగర్రచేతబట్టి 'ఛో ఛో' అనుకోవాల్సిన గతికి దిగజారి పోవాల్సొచ్చిందంటే, అతని పరిస్థితి చూసి పాపం అనక తప్పదు.

అయితే ప్రకాశరావు ఈక్రొత్తజీవితపథంలో కాలిడబోయేముందు మరికొన్ని ఆటంకాలను ఎదుర్కొని దాటిరావాల్సొచ్చింది. ఆగ్రామం పరిసరప్రాంతాల్లో ఎక్కడెక్కడ యెంతెంత మేరకు బంజర్లుగా విడచిపెట్టబడిన భూములున్నవో మునసబుగారి నడిగి ఒకపట్టి సేకరించాడు. ఎవరైనా అప్పటికే ఆక్రమించుకుని వున్నారేమో వాకబుచేయించాడు. అధికాహారోత్పత్తి ప్రణాళిక క్రింద ఇదివరకు ఆ గ్రామంలో స్వంత భూములులేని వ్యవసాయ కుటుంబాలకు

ఆ భూములు మంజూరు చేయబడివున్నవని తెలుసుకున్నాడు. ఇప్పుడు వాళ్ళందరికీ ఉద్వాసన చెప్పేస్తేగాని అవి తనకు భుక్తంగావు. కాని ఆ పనితలపెడితే ఓ పెద్ద అధ్యాయం, చరిత్ర తయారౌతుందేమో అని జంకాడు. అలాగా జనంతో స్వయంగా తనుపోయి మాట్లాడితే తనస్థాయిదాకు లోటు కలుగుతుంది గనుక, అంతేగాక, ఒకమాత్రాన వాళ్ళెవరూ తమజీవనాధారమైన చారెడునేలను విడనాడటానికి సిద్ధపడరు గనక, అధికారరీత్యా స్వాధీనం చేసుకోవడం సముచితమనే నిర్ణయానికి వచ్చాడు ప్రకాశరావు. అందుకోసం చక్కగా మిలటరీ యూనిఫారం ధరించి ప్రక్కనున్న పోలీసు స్టేషనుకు పోజరైనాడు. తనవాళ్ళను అనుభవస్వాధీనంలోకి తెచ్చుకోవడంకు పోలీసు సహాయం అవసరమని అధికారులకు నచ్చచెప్పి తగిన బందోబస్తుతో వెళ్ళి ఆయా వ్యవసాయదారుల స్వస్తివాచకం పఠింపజేయడంలో కృతార్థుడైనాడు ప్రకాశరావు.

వెనుకటి కలలన్నీ పూర్తిగా మరచిపోయాడు. అసల్లెరగడి నేల, ఎఱ్రపాడల యొద్దులు, తనమీద బారెడుపొడుగు ముల్లుగఱ్ఱ, - ఇదీ ఇప్పుడతని జీవితసారం. అప్పుడప్పుడు పరాయి దేశాల్లో సైనికుల కొరకు ఏర్పాటు చేయబడిన గొప్పగొప్ప ప్రణాళికలను గురించి పేపరులో చదివి వాటిలో పీస్నవములు తూంచేవాడు. ఇతర దేశాల్లో మాజీసిపాయిలకు జరుగుతున్న సత్కారాన్ని వివరించే ఫోటోలను పత్రికలో చూచినప్పుడల్లా అతనికళ్ళు మెరిసిపోయి అంతలోనే కాచ్చని నీళ్ళతో నల్లబడిపోయేవి. కాని తప్పదు. సూర్యోదయానికి ముందే లేచి పలుగూ పార బుజాన్నేట్టుకొని పొలం కర్షణంబడిపోయి చాకిరీ చేసుకోక తప్పదు. ఇలాగే ఎన్నెన్నో సమయాలు గడచిపోయినవి. అతనికి లెక్కపెట్టడం విసుగనిపించింది.

మారిపోయింది కాలం. బ్రహ్మాండమైన మార్పును ఎదుర్కోవలసి వచ్చింది ప్రకాశరావు.

బంజరు భూములన్నీ రాజకీయ బాధితులకు ఆవాసం కల్పించడం కోసం ప్రత్యేకింపబడాలని ఓ పుకారుపుట్టింది. ఆవార్త ప్రకాశరావు చెవుల్లో గింగిరాలు తిరిగి మూగిపోయింది.

ఏమాలోచనో కాలుగాలిన పిల్లిలాగు ఇంట్లో ఆమూలనుండి ఈ మూలకు 'చక్కర' కొట్టి కొంతసేపటికి వేసారి పాతసామానన్నీ తిరగేస్తూ పాతబడినటువంటి కుర్రల్లాంటి బూట్లను చేతుల్లోకి తీసుకుని పైకీ క్రిందకూ పరామర్శించాడు. 'టట్! డామిట్!' అని విసిరి నేలకేసి కొట్టాడు. అవిమాత్రం చెక్కుచెదరకుండా నిలబడి వెక్కిరించినవి. అయితే ప్రకాశరావు పూర్తిగా పరాజితుడైనాడని తేటతెల్లమైంది. అలాఎందుకు జరిగిందో ఆలోచించాకునే పాటి మెలకువ అతనికి లేదు. అయిదు సంవత్సరాలుగా తాను ఎవరిబూట్లు నాకిందీ తెలుసుకునేపాటి వివేకం అతను అప్పటికీ, ఇప్పటికీ పొందనేలేదు. ఇక ముందు గ్రహించగలుగుతాడేమో ననుకోవడం కూడా అందుబాటులో లేనివిషయం.

## ఎదురు తిరిగిన కథ

ఒక రోజు మిట్టమధ్యాహ్నం వాషింగ్టన్ 'జూ' ని చూడ్డానికి వెళ్ళినప్పుడు(ఆరోజు నకోతుల్ని చూపెట్టడం అపుచేశారు లెండి) అక్కడ భయంకరమైన ఏడుపులు పెడబొబ్బలు విని హడలిపోయాం. కారణం అడగ్గా అక్కడున్న కాపులాదారు ముఖం చిట్లించుకొని ఇలా అన్నాడు. "ఎప్పుడూ అంతేలెండి. విజిటర్లు కళ్ళ పడని రోజున కోతులు ఒకటే ఏడుపు. వాళ్ళని అలా చూస్తూ ఉండిపోవటం వాట్ల కెంతో సరదా"

రీడర్స్ డైజెస్టు